## టిడిపి సభ్యత్వం కార్యకర్తకు కొండంత అండ

ఓడిచెరువు, నవంబర్ 26, ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ సభ్య త్వం ఉంటే ఆ కార్యకర్తకు వారి కుటుంబానికి కొండంత అండగా ఉంటుం దని పలు వురు నాయకులు కార్యకర్తలకు సూచించారు. మండల లోని బాబాసాహెబ్ పల్లి లో మంగళవారం నాయకులు తుమ్మల మహబూబ్ బాషా, మాజీ కో ఆప్షన్ నిజాం, ఖాజీ సాదిక్ వలి, తుమ్మల జౌళి బాబా ల ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రూ 100 రూపాయలు చెల్లించి టిడిపి పార్టీ సభ్యత్వం తీసుకుంటే ఎన్నో ప్రయోజ నాలు ఉన్నాయన్నారు. ఏదైనా ప్రమాదం సంభవించి కార్యకర్త మృతి చెందితే ఆ కుటుంబానికి రూ 5 లక్షలు ప్రమాద బీమా చెల్లించి తెలుగుదేశం పార్టీ నిలుస్తుందన్నారు. అంతేకాకుండా పార్టీకి సంబంధించిన ఏవైనా పదవులు పొందాలన్నా సభ్యత్వం తప్పనిసరిగా ఉండాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సైతం సభ్యత్వం ఉండాల్సిందే అన్నారు. దేశంలో ఏ రాజకీయ పార్టీ కూడా ఇంతటి పరిహారం ఇవ్వడం లేదని అన్నారు. కార్యకర్తకు అన్ని విధాల అండగా నిలిచేందుకు టిడిపి పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఇలాంటి బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు అన్నారు. సభ్యత్వ నమోదులో సత్య సాయి జిల్లాలోనే పుట్టపర్తి నియోజకవర్గాన్ని అగ్రస్థానంలో నిలిపేందుకు కృషి చేస్తామని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. సభ్యత్వ వాలంటీర్ మల్లికార్జున, నాయకులు సంత గేట్ రామాంజనేయులు, ఆలం వలి, లక్ష్మీనరసు తదితరులు పాల్గొన్నారు.


సభ్యత్వ నమోదు లో పాల్గొన్న నాయకులు

## నేడు సాధారణ సర్వసభ్య సమావేశం
### హాజరు కానున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

ఓబుళదేవరచెరువు, నవంబర్ 26, ప్రభాతవార : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నేడు ( బుధవారం) సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో రాబర్ట్ విల్సన్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సమావేశంలో పుట్టపర్తి ఎమ్మెల్యేపల్లె సింధూర రెడ్డి పాల్గొంటారన్నారు. కనుక అన్ని శాఖలకు సంబంధించిన అధికారులు తప్పకుండా హాజరుకావాలని ఈ సందర్భంగా ఎంపీడీవో పేర్కొన్నారు.

## ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

గాండ్లపెంట ప్రభాతవార్త మండలంలోని తాసిల్దార్ కార్యాలయంలో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకున్నారు ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు తాసిల్దార్ మాట్లాడుతూ 75వ రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామంటే దేశ నాయకుల కృషి ఎంతో ఉందని పేర్కొన్నారు అయితే ఈరోజు దేశంలో స్వేచ్ఛగా బడుగు బలహీన వర్గాలు బతుకుతున్నాయంటే రాజ్యాంగం మనకు ఇచ్చిన స్వేచ్ఛ అని ఆయన పేర్కొన్నారు అయితే కార్యక్రమంలో వీఆర్వోలు తాసిల్దార్ సిబ్బంది పాల్గొన్నారు

## ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న బస్సు ..ఒకరు మృతి

తనకల్లు, నవంబర్ 26 ప్రభాతవార్త:


మృతి చెందిన నరేష్.

మండల పరిధిలోని చీకటిమానపల్లి సమీపంలో ఆదివారము రాత్రి ఎన్‌హెచ్42 పై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది, విసయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని విచారించారు ఇందులో కేఏ 26 ఎఫ్ 1132 నంబరు గల కేఎస్ఆర్టీసీ బస్సు డ్రైవర్ జెవరెడ్డప్ప అనంతపురం వైపు నుండి తిరుపతి వైపు వెళుతుండగా అతివేగంగా మరిము నిర్లక్ష్యంగా వాహనం నడిపి ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టడంతో ద్విచక్ర వాహనం నడుపుతున్న ఎస్.నరేష్ సన్‌ఆఫ్ లేట్ కిస్తప్ప నరేష్ కుతలకు బలమైనగాయమై అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ విషయమై కేసు నమోదు చేసి మృతుని శవ పరీక్షకు కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై గోపి తెలిపారు బాధ్యునికి గ్రామస్తులు మాట్లాడుతూ మృతి చెందిన నరేష్ కుటుంబానికి ప్రభుత్వం ఆర్థిక సమాయం అందించాలని గ్రామస్తులు కోరారు.

## పలు ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల్లో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

నల్లచెరువు, నవంబర్ 26 ప్రభాతవార్త:

నల్లచెరువు మండలంలోని తహసీల్దార్ కార్యాలయం నందు తహసీల్దార్ రవికుమార్ తోటి సిబ్బంది మండల, అభివృద్ధి కార్యాలయం నందు ఎంపిడిఓ రఘునాథ్‌గుప్తా, ఎంపిపి రమణారెడ్డి, వైస్ ఎంపిపి నారాయణస్వామి, గ్రామ సచివాలయం సిబ్బంది, సచివాలయం-1 నందు సర్పంచ్ పంచరత్నమ్మ, ఈఓఆర్‌డి శకుంతలబాయ్ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అధికారులందరూ ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్బంగా తహసీల్దార్ రవికుమార్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు 75వ భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ప్రతి ఒక్కరు జరుపుకోవాలని, భారత రాజ్యాంగం ద్వారా ప్రజలకు అనేక హక్కులను, సాధించారని, రాజ్యాంగ విలువలను పాటించాలని దేశంలో పౌరులందరూ కుల, మత , పేద, ధనిక భేదాలు లేకుండా సమాన హక్కులను అమలుపరిచారని, 1949 నవంబర్ 26న రాజ్యాంగాన్ని ఆమోదించాలని ప్రతి ఒక్కరు శాంతికి కృషి చేయాలని మంగళవారం రోజు దేశంలో స్వేచ్ఛగా బడుగు బలహీన వర్గాలు, ముందుకు సాగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఓ రామకృష్ణ, పంచాయితీ కార్యదర్శిలు నరేష్, విజయ్‌కుమార్, నూర్ అహమ్మద్, ఉత్తన్న, ఎంపిడిఓ కార్యాలయం సిబ్బంది, తమాసీల్దార్ కార్యాలయం సిబ్బంది, గ్రామ సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.


రాజ్యాంగ కర్తకు పూల మాలలు వేసి నివాళులర్పిసఉత్తున్న సర్పంచ్ పంచరత్నమ్మ, సచివాలయ సిబ్బంది


తహసీల్దార్ రవికుమార్ తోటి సిబ్బంది రాజ్యాంగ దినోత్సవం సందర్బంగా ప్రతిజ్ఞ చేస్తున్న కార్యాలయ సిబ్బంది.

### భిన్నత్వంలో ఏకత్వం కలిగిన రాజ్యాంగం మన రాజ్యాంగమే

అనంతపురం రూరల్,నవంబర్26ప్రభాతవార్త:

భిన్నత్వంలో ఏకత్వం కలిగిన రాజ్యాంగం భారతదేశ రాజ్యాంగమేన్నాని ఎంపిపి వరలక్ష్మి ఈశ్వరయ్య,జెడ్పిటిసి చంద్రకుమార్,డియల్‌డిఓ లలితాభాయ్, అనంత రూరల్ మండల పరిషత్ అధికారి దివాకర్ పేర్కొన్నారు. మంగళవారం అనంత రూరల్ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి అధ్యక్షతన ఎంపిడిఓ దివాకర్ 75వ భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా మహనీయులు చిత్రపటాలకు పూలమాలవేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రచించిన దేశ రాజ్యాంగం 1949 నవంబర్26న అమోదం పొంది 1950 జనవరి 26న అమలులోకి వచ్చినందు వలనే మనం రాజ్యాంగ ఫలాలను ఆస్వాదించడం జరుగుతుందన్నారు. దేశంలో ఎన్నో మతాలు,కులాలు, జాతులు కలిసి మనుగడ సాగిస్తున్నాయంటే అది రాజ్యాంగ గొప్పతమ న్నారు. భిన్నత్వంలో ఏకత్వం ఉన్న భారతదేశాన్ని ఐక్యంగా నిలిపింది మన రాజ్యాంగమేన్నారు. అనంతరం సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ వెంకటస్వామి,ఏఓ శ్రీనివాసులు.కార్యదర్శి అశోక్‌బాబు,సినియర్ అసిస్టెంట్ శశికళ,ఎన్‌ఆర్‌జీఎస్,మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది,సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులను చైతన్య పరిచేందుకే పొలం పిలుస్తోంది కార్యక్రమం

నంబులపూలకుంట, నవంబర్ 26 ప్రభాతవార్త


పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

నంబులపూలకుంట మండలంలోని మరువకొమ్మదిన్నె, ఎన్‌పికుంట గ్రామాలలో జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ సహాయ సంచాలకులు జే.సనావుల్లా ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రిమి సంహారక మందుల రసా యన ఎరువులు వాడకం తగ్గించి నాణ్యమైన తక్కువ పెట్టుబడితో వ్యవసాయం కొనసాగించాలని పిలుపునిచ్చారు. అదే విధంగా వరి, వేరుశనగ, కంది, టమోటా పంటలలో అనుసరించవలసిన మేలైన సాగు పద్ధతులు గురించి అవగాహన కల్పించడం జరిగింది. జిప్సం 200 కెజిలు ఎకరాకు వెదజల్లే నాణ్యమైన అధిక దిగుబడిని కల్పించడం జరిగింది. జిప్సం 200 కెజిలు ఎకరాకు వెదజల్లే నాణ్యమైన అధిక దిగుబడిని సాదించాలని వివరించడం జరిగింది. సహజసిద్ధంగా లభించే పశువుల ఎరువులు జనము, జీలుగా వంటి సేంద్రియాలను పాటించి నేల ఆరోగ్యం కాపాడుకోవడమే కాకుండా ప్రజలు ఆరోగ్యాన్ని కాపాడవలసిన బాధ్యత రైతుకలు ఉందని సూచించడం జరిగింది. నానో యూరియా నానో డీఏపి ట్రైకోడెర్మ విరిడి వాడకం యొక్క లాభాలు ఆవశ్యకత గురించి తెలియజేయడం జరిగింది. అదే విధంగా రవి పంటలకు బీమా ప్రీమియం తప్పనిసరిగా ప్రతి రైతు చేయించుకోవాలని ఒక్కానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి లోకేశ్వర్‌రెడ్డితో వ్యవసాయ విస్తరణ అధికారి శిరీష, లక్ష్మినారా యణ, విహెచ్‌ఎలు ప్రత్యూష, యుగంధర్ ధనలక్ష్మి, రైతులు పాల్గొన్నారు.

### దళిత సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

కదిరి, నవంబర్ 26 ప్రభాతవార్త



అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న టిడిపి, దళిత సంఘం నాయకులు

భారత రాజ్యాంగ దినోత్సవాన్ని కదిరి పట్టణంలో దళిత సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని అంబేద్కర్ కూడలిలో అంబేద్కర్ విగ్రహానికి మాజీ కౌన్సిలర్, టిడిపి నాయకులు చంద్రశేఖర్, శేషు, దళిత సంఘం నాయకులు జయరా మ్ ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాటా డుతూ.. 1949 నవంబర్ 26న రాజ్యాంగ పీఠికను ఆమోదించగా 1950 జనవరి 26న అమల్లోకి వచ్చిందన్నారు. భారత రాజ్యాంగం ప్రపంచంలోని అతిపెద్ద లిఖిత రాజ్యాంగాలలో ఒకటన్నారు. దేశ ప్రజలందరికీ సాంఘీక, ఆర్థిక, రాజకీయ, న్యాయాన్ని, హోదాల్లోను, అవకాశాల్లో సమానత్వాన్ని చేకూరుస్తూ వ్యక్తి గౌరవాన్ని జాతి ఐక్యతకు సమగ్రతను పెంపొందించడానికి కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాజు, సతీష్, నాగభూషణం, బాలాజీ, లక్ష్మినారాయణలు పాల్గొన్నారు.

## స్థానిక శాఖ గ్రంతాలయంలో 75వ రాజ్యాంగ దినోత్సవం

నంబులపూలకుంట, నవంబర్ 26 ప్రభాతవార్త

.స్థానిక శాఖగ్రంథాలయంలో 75వ రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. భారత రాజ్యాంగం సృష్టికర్త డాక్టర్ బిఆర్.అంబెద్కేర్‌కి నివాళులు అర్పించారు. ర ఆజ్యాంగ విశిష్టతను గురించి విద్యార్థులకు శాఖ గ్రంథాలయ అధికారిని శాంతమ్మ వివరించారు.

### ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

తలుపుల,నవంబర్ 26 .ప్రభాతవార్తః

భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ప్రభుత్వ కార్యాలల్లోను,అన్ని ప్రభుత్వ,ప్రయివేటు పాఠశాలల్లో ఘనంగా నిర్వహించారు.దేశప్రజలందరికి న్యాయం,స్వేచ్ఛ సమానత్వం,సౌభ్రాతృత్వాలను అందించి రూపొందించబడిన భారత రాజ్యాంగాన్ని 1949 నవంబర్ 26న రచింంచిన డా ! బి,ఆర్ అంబేద్కర్ అక్షర రూపంలో మలిచి రాజ్యాంగాన్ని వ్రాసి ఈ దేశ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసిన రోజు కావడంతో వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు.

### మండల వడ్డెర సంఘ అధ్యక్షునిగా జెరిపిటి దేవా ఎన్నిక


నూతన అధ్యక్షున్ని సన్మానిస్తున్న నాయకులు

తలుపుల, నవంబర్ 26 ,ప్రభాతవార్తః

మండల కేంద్రంలో మంగ ళవారం ఏడుకొండలు ఫంక్షన్ హాలు నందు నూతన వడ్డెర్ల కమిటి నిర్వహిం చారు.ఈ కార్యక్రమ ంలో కదిరి వడ్డెర సంఘ తాలూకా అధ్యక్షు లు గంగరాజు ఆధ్వర్యంలో తలు పుల మండల వడ్డెర సంఘ అధ్యక్షునిగా జెరిపిటి దేవాను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ప్రధాన కార్యదర్శిగా అనిల్‌కుమార్, గౌరవాధ్యక్షులుగా రత్నమయ్యను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికయిన దేవా మాట్లాడుతూ మండలంలో మన సంఘానికి ఎటువంటి ఇబ్బందులు వచ్చినా తన సహాయ,సహకారాలు అందిస్తానని తెలిపారు.కదిరిలో నిర్మించ తలపెట్టిన కళ్యాణ మండపానికి అందరి సహాయ సహకారాలు అందచేయాలని కదిరి అధ్యక్షులు తెలిపారు.ఈ కార్యక్రమంలో గంగరాజు,రాజేష్,వడ్డేబాబు,గంగరాజు తదితర వడ్డెర సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## మహోన్నతుడు అంబేద్కర్
### - సిఐ యుగంధర్ - పామిడిలో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

పామిడి, నవంబర్ 26 ప్రభాతవార్త

దేశానికి రాజ్యాంగాన్ని అందించిన అంబేద్కర్ మహోన్నతుడని సిఐ యుగంధర్ కొనియాడారు. భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిఐ యుగంధర్ మాట్లాడుతూ.. అంబేద్కర్ రచించిన రాజ్యాంగంతోనే ప్రస్తుత వ్యవస్థ నడుస్తోందని తెలియజేస్తూ దేశం గర్వించ దగ్గ నాయకుల్లో ఆయన ఒకరని తెలిపారు. ప్రతి ఒక్కరూ అంబేద్కర్‌ను ఆదర్శంగా తీసుకుని అభివృద్ధి సాధించాలని పిలుపునిచ్చారు. బిఎస్పీ జిల్లా ఉపాధ్యక్షులు వెంకటయ్య మాట్లాడుతూ.. పేదవారు ధనికులంతా సమానమేనని కుల మత వర్గ బేధాలు లేకుండా రాజ్యాంగంలో ఓటు హక్కును పొందుపరిచిన అంబేద్కర్ మహనీయుడన్నారు. భారతదేశం మొట్టమొదటి ప్రభుత్వం జవహర్‌లాల్ నెహ్రూ హయాంలో న్యాయ శాఖ మ ంత్రిగా ఉన్నటువంటి అంబేద్కర్ మహిళా రిజర్వేషన్ బిల్లుకు సహచర మంత్రులు అనుకూలంగా ముందుకు రాకపోవడట ంతో తన మంత్రి పదవిని సైతం త్యజించడం జరిగిందన్నారు. ఎస్సీ, ఎస్టీ ప్రజాసమాఖ్య, రాష్ట్ర కార్యదర్శి రాచేపల్లి శ్రీనివాసులు మాట్లా డుతూ.. అణగారిన కులంలో జన్మించి ఉన్నత విద్యనభ్యసించిన అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించి దేశానికి ఆదర్శంగా నిలిచారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుమారస్వామి, దళిత నాయకులు మల్లికార్జున, బిసి సంక్షేమ సం ఘం నాయకులు సాకే గోవిందు, బిఎస్పీ నాయకులు నారాయణమూర్తి, బిజెపి నాయకులు లక్ష్మిదేవి, జనసేన పార్టీ నాయకులు నక్కల రామాంజినేయులు, 4వ వార్డు ఓబులేసు, ఆంజినేయులు, చంద్ర రవి, వంశీ, ఎస్సీ, ఎస్టీ, బిసి సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## న్యూ వికాస్ పాఠశాలలో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

యాడికి, నవంబర్ 26 ప్రభాతవార్త

మండలంలోని రాయలచెరువు గ్రామంలోని న్యూ వికాస్ పాఠశాలలో మంగళవారం భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కరస్పాండెంట్ రామకృష్ణ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యయోధుల త్యాగాలతో 1947 ఆగస్టు 15న స్వతంత్ర దేశంగా అవతరించిందని ప్రతి దేశానికి రాజ్యాంగం వుండాలనే మహోన్నత ఆశయంతో రాజ్యాంగాన్ని రచించినట్లు తెలిపారు. దేశంలో అనేక మతాలు, తెగలు, ఆదీవాసీలు, దళితులు, అణగారిన వర్గాలు పీడనకు గురైన వర్గాలు వున్నారని ఈ నేపథ్యంలో భారత మొదటి రాష్ట్రపతి బాబు రాజేంద్రప్రసాద్ నేతృత్వంలో రాజ్యాంగ సభ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సారధిగా రాజ్యాంగ నిర్మాణ కమిటీని ఏర్పాటు చేసిందన్నారు. 1949 నవంబర్ 26న రాజ్యాంగాన్ని రాజ్యసభ ఆమోదించిందని 1950 జనవరి 26నుండి రాజ్యాంగం అమలులోకి వచ్చిందన్నారు. ప్రతి ఏటా నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులు రాజ్యాంగ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ రజిత, అనిత, ధరణి, జాహ్నవి, షకీలా, సంధ్య, రమాదేవి, ప్రియాంక, రాజు, మహబూబ్‌హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

## తహశీల్దార్ కార్యాలయంలో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

పుట్లూరు, నవంబర్ 26 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో మంగళవారం తహశీల్దార్ శేషారెడ్డి ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. భారత రాజ్యాంగ పీఠిక వినిపించి అందరిచేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి తహశీల్దార్ మల్లేష్, విఆర్ఒలు, తదితరులు పాల్గొన్నారు.


అంబేద్కర్ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

## 30వతేదీనే ఫించన్ల పంపిణీ కార్యక్రమం

పుట్లూరు, నవంబర్ 26 ప్రభాతవార్త

డిసెంబర్ నెలకు సంబంధించి ఎన్‌టిఆర్ భరోసా ఫించన్ల మొత్తాన్ని ఈ నెల 30వతేదీనే పంపిణీ చేయడం జరుగుతుందని ఎంపిడిఒ అలివేలమ్మ తెలిపారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ ప్రతి నెలా 1వతేదీన పంపిణీ చేసే ఫించన్లను ఈ నెల 30వతేదీ శనివారం ఉదయం 6 గంటలకే పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. డిసెంబర్ 1వతేదీ ఆదివారం కావడం ఆ రోజు ఉద్యోగులకు సెలవు రోజు కావడంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందన్నారు. కావున మండలంలోని అధికారులు 30వతేదీ ఫించన్లు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఫించన్‌దారులు ఎవరూ సచివాలయం వద్దకు గానీ, ఇతర కార్యాలయం వద్దకు గాని వెళ్లవలసిన అవసరం లేదన్నారు. ఈ నెల 30వతేదీనే ఫించన్లు అందచేయడం జరుగుతుందని ఏదైనా సాంకేతిక సమస్య వున్న వారికి డిసెంబర్ 2వతేదీ ఫించన్లు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఫించన్‌దారులు 30వతేదీ ఇంటి వద్దనే వుండి ఫించన్లు తీసుకోవాలని ఎంపిడిఒ కోరారు.

## యల్లనూరులో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

యల్లనూరు, నవంబర్ 26 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయంలో ఇన్‌చార్జ్ ఎంపిడిఒ వాసుదేవరెడ్డి ఆధ్వర్యంలో 75వ భారత రాజ్యాంగ దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ ఎంపిడిఒ మాట్లాడుతూ భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ప్రతి ఏడాది నవంబర్ 26న నిర్వహిస్తారని ఇందుకు కారణం స్వతంత్ర భారతదేశ చరిత్రలో ఈ రోజుకు ఉన్న ప్రాధాన్యత అని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఎఇ సుప్రజ, పంచాయతీ కార్యదర్శి సలీం, సిబ్బంది పాల్గొన్నారు.


ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం

### ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

పెద్దవడుగూరు, నవంబర్ 26 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో మంగళవారం భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ ఉషారాణి రాజ్యాంగ పీఠిక చదివి వినిపించి అందరిచేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి తహశీల్దార్లు కంబక్క, జయమ్మ, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ లహరిక, గ్రామ రెవెన్యూ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.


ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు

## పరిమితికి మించి ప్రయాణీకులను తరలిస్తే చర్యలు - ఎస్ఐ

పెద్దవడుగూరు, నవంబర్ 26 ప్రభాతవార్త

ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణీకులను తరలిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ ఆంజనేయులు హెచ్చరించారు. మంగళవారం మండల కేంద్రంలో ఆటో డ్రైవర్లను పిలిపించి వారికి తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు తప్పనిసరిగా లైసెన్స్, ఆర్‌సి, ఇన్సూరెన్స్ కలిగి వుండాలన్నారు. పరిమితికి మించి ప్రయాణీకులను ఆటోల్లో ఎక్కించరాదన్నారు. డ్రైవర్ పక్కన ప్రయాణీకులను కూర్చోబెట్టరాదన్నారు. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే ఆటోలను సీజ్ చేసి కేసులు నమోదు చేస్తామని ఎస్ఐ హెచ్చరించారు.


ఆటో డ్రైవర్లకు సూచనలు ఇస్తున్న ఎస్ఐ

## శ్రీఆంజనేయస్వామికి ప్రత్యేకపూజలు

తాడిపత్రిరూరల్, నవంబర్ 26 ప్రభాతవార్త

మండలంలోని ఆలూరుకోనలో వెలసిన శ్రీకోనవీరాంజనేయస్వామి ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీక మాసం పురస్కరించుకుని ఉదయం స్వామివారికి అభిషేకాలు, అర్చనలు, తదితర పూజలు నిర్వహించారు. అనంతరం పలువురు భక్తులు స్వామివారికి ఆకుపూజలు చేయించారు. పెద్దఎత్తున భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. అదేవిధంగా శ్రీరంగనాథ స్వామి, శ్రీషిరిడి సాయిబాబాను దర్శించుకుని పూజలు నిర్వహించారు. హాజరైన భక్తులు అన్నదాన సత్రంలో భోజనాలు చేశారు.


ఆంజనేయస్వామిని అలంకరించిన దృశ్యం

## 28న రాయలచెరువులో ఉచిత కంటి వైద్యశిబిరం

యాడికి, నవంబర్ 26 ప్రభాతవార్త

మండలంలోని రాయలచె రువు గ్రామంలోని లయన్స్‌క్లబ్ కార్యాలయం ఆవరణలో ఈ నెల 28వతేదీన ఉచిత కంటి వైద్యశిబిరాన్ని నిర్వహించనున్నట్లు లయన్, లియో క్లబ్ సభ్యులు తెలిపారు. ఈ ఉచిత కంటి వైద్యశిబిరంలో పాల్గొనదలచిన వారు ఉదయం 8 గంటలకు రేషన్, లేక ఓటరుకార్డు, ఆధార్‌కార్డు రెండు చొప్పున మూడు పాస్‌ఫోర్ట్ సైజుఫోటోలు తీసుకుని రావాలని లయన్స్‌క్లబ్ సభ్యులు ఇస్మాయిల్ తెలిపారు.


లయన్స్‌క్లబ్ సభ్యులు ఇస్మాయిల్

### ఎమ్మెల్యే జె.సిని మర్యాదపూర్వకంగా కలిసిన మాల కార్పోరేషన్ డైరెక్టర్ కొంకరి కమలమ్మ

తాడిపత్రిటౌన్, నవంబర్ 26 ప్రభాతవార్త

ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డిని మంగళవారం మాల కార్పోరేషన్ డైరెక్టర్ కొంకరి కమలమ్మ మర్యాద పూర్వకంగా కలిశారు. తనపై నమ్మకం వుంచి మాల కార్పోరేషన్ డైరెక్టర్‌గా నియమించినందుకు ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డికి ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మాలల అభివృద్ధికి కృషి చేస్తానని ఏవైనా సమస్యలు వుంటే తన దృష్టికి తీసుకరావాలని కమలమ్మ అన్నారు.


ఎమ్మెల్యే జె.సిని కలిసిన కమలమ్మ

## 29న జాబ్‌మేళా

తాడిపత్రిరూరల్, నవంబర్ 26 ప్రభాతవార్త

తాడిపత్రి శివారులోని ఆటోనగర్ సమీపంలో వున్న ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఈ నెల 29వతేదీన జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ జి.శైలేంద్రకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్, సీడప్, ఆర్‌డిఎ వారిచే ఈ జాబ్‌మేళా నిర్వహించడం జరుగుతోందన్నారు. టాటా కాపిటిల్, జయలక్ష్మి ఆటో మొబైల్, క్రెడిట్ ఆక్సిస్ గ్రామీణ వారు జాబ్‌మేళాలో పాల్గొంటారన్నారు. కనీస విద్యార్థత ఇంటర్, డిగ్రీ పాస్ అయిన 18 సంవత్సరాల నుండి 30 సంవత్సరాలలోపు (స్త్రీ, పురుషులు) వారు జాబ్‌మేళాకు హాజరు కావా ల న్నారు. ఈ జాబ్‌మేళాను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాల న్నారు. మరిన్ని వివరాలకు 8317520929కు సంప్రదించాలని ఆయన కోరారు.

## మండంలోని రైతుల వివరాల నమోదు

యాడికి, నవంబర్ 26 ప్రభాతవార్త

మండల వ్యాప్తంగా వర్షాభావ పరిస్థితులు నెలకొన్న దృష్ట్యా యాడికి మండలంను ప్రభుత్వం కరువు మండలంగా ప్రకటించిన నేపథ్యంలో రైతుల పంటల వివరాలు నమోదు చేసినట్లు మంగళవారం మండల వ్యవసాయాధికారి మహబూబ్ బాష తెలిపారు. మండలంలో ఈ ఏడాది ఖరీఫ్‌లో సాధారణ వర్షపాతం కన్నా తక్కువగా వర్షం కురవడం దిగుబడులు ఆశాజనకంగా లేని కారణంగా ప్రభుత్వం యాడికి మండలాన్ని కరువు మండలంంగా ప్రకటించినట్లు వర్షాభావ పరిస్థితుల వల్ల దెబ్బతిన్న వర్షాదార పంటలను గుర్తించి రైతుల వివరాలు వారి పంటలు, ఆధార్ బ్యాంకు ఖాతా వివరాలను నమోదు చేసుకుని అన్ని రైతు సేవా కేంద్రాల్లో సామాజిక తనిఖీ కొరకు బహిరంగ నోటీసు బోర్డుల వుంచినట్లు ఆయన తెలిపారు. రైతులు తమ వివరాలను రైతు సేవా కేంద్రంలో పరిశీలించుకోవాలని ఆయన సూచించారు. అనంతరం జాబితాను ఈ నెల 28న మంజూరు కొరకు ఉన్నతాధికారులకు పంపనున్నట్లు ఆయన పేర్కొన్నారు.


నోటీసుబోర్డులో రైతుల పేర్లు పరిశీలిస్తున్న దృశ్యం

### రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన దళిత కుటుంబాల్లోని వారికి ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వాలి -దళిత, గిరిజన ప్రజా సంఘాల డిమాండ్

పుట్లూరు, నవంబర్ 26 ప్రభాతవార్త

మండలంలోని వెల్లుట్ల గ్రామంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన దళిత కుటుంబాల సభ్యులను మంగళవారం దళిత గిరిజన ప్రజా సంఘాల నాయకులు పరామర్శించారు. గార్లదిన్నె మండలం తలగాసిపల్లి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో 8 మంది మృతి చెందగా 5 మంది చికిత్స పొందుతన్నారని వారికి మెరుగైన వైద్యం అందించాలన్నారు. మృతి చెందిన ప్రతి కుటుంబంలోని ఒక్కరికి ప్రభత్వ ఉద్యోగం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వం మృతి చెందిన కుటుంబాలకు 5 లక్షల పరిహారం ఇచ్చి చేతులు దులుపుకోవడం కాకుండా ప్రభుత్వ ఉద్యోగం, 5 ఎకరాల భూమి, పాడి పరిశ్రమకు రుణ సదుపాయం అందించి ఆదుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బిసిఆర్ దాస్, నెరమెట్ల ఎల్లన్న, సాకే చిరంజీవి, రామన్న, కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు నల్లప్ప, బండారు కుళ్లాయప్ప, ఎస్‌సి, ఎస్‌టి పరిరక్షణ సమితి ఎస్కెయు అడ్వకేట్ తిరుపాల్, మీనుగ రామాంజినేయులు, రంగాపురం పుల్లన్న, శ్యామలమ్మ, రాజగోపాల్, కొర్రపాడు రమణ, చంద్రశేఖర్, సత్యమయ్య, వెంకటాపురం చంద్ర, నాగేష్, ముచ్చుకోట శివయ్య, నాగరాజు, గంగరాజు, ఓబులేసు, సర్పంచు, డీలర్ రామాంజినేయులు, గంగయ్య, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.


బాధితులను పరామర్శిస్తున్న దృశ్యం

### భారత రాజ్యాంగం ప్రపంచ దేశాలకే దిక్సూచి.
### డియల్‌డిఓ లలితాభాయ్,మండల పరిషత్ అధికారి దివాకర్.

అనంతపురం రూరల్,నవంబర్26ప్రభాతవార్త:

భారతదేశ రాజ్యాంగం ప్రపంచ దేశాలకే దిక్సూచాని డియల్‌డిఓ లలితాభాయ్, అనంత రూరల్ మండల పరిషత్ అధికారి దివాకర్,ఆకుతోటపల్లి పంచాయితీ కార్యదర్శి అశోక్‌బాబు పేర్కొన్నారు. మంగళవారం అనంత రూరల్ మండలం ఆకుతోటపల్లి గ్రామంలో ఎన్‌ఆర్‌జీఎస్ ఆధ్వర్యంలో 75వ భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలలో భాగంగా మీని అమృత్ సరోవర్ కార్యక్రమాన్ని ఉపాధీ హామీ కూలీలతో కలసి ఘనంగా నిర్వహించారు.ముందుగా మహనీయులు చిత్రపటాలకు పూలమాలవేసి ఘనంగా నివాళి అర్పించారు.

06ATP26_06ATP26.qxd 26-11-2024 PM 10:25 Page 1



## ఆసుపత్రిలో మెరుగైన సదుపాయాలు కల్పిస్తాం



ఆసుపత్రి సిబ్బందితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అమిలినేని

**కళ్యాణదుర్గం టౌన్, నవంబర్ 26 ప్రభాతవార్త:**
ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులకు ఎమ్మెల్యే అమిలినేని సూచించారు. మంగళవారం ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మెన్ గా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు, సభ్యులుగా కోనంకి అమరబిందు, లక్ష్మీనరసయ్య, డాక్టర్ సాయిలు బాధ్యతలు తీసుకున్నారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ముందు ఆసుపత్రి అభివృద్ధి చెందాలంటే ఆసుపత్రిలో ఏమున్నాయి, ఏది ముఖ్యం, డాక్టర్లు ఎంత మంది అవసరం, మౌళిక సదుపాయాలు ఏమి కావాలనేది ఒక లెటర్ రూపంలో పంపాలన్నారు. ముఖ్యంగా ఆసుపత్రికి వచ్చే రోగులను సకాలంలో పట్టించుకొని వారికి తగిన వైద్యం అందించి, మెరుగైన వైద్యం కోసం జిల్లా ఆసుపత్రికి, లేదా ఆరోగ్య శ్రీ అనుమతులు ఉన్న ఆసుపత్రులకు మాత్రమే రెఫర్ చేయాలన్నారు ఎక్కడా తప్పులకు తావు లేకుండా ఉన్న నిధులను కమిటీ సభ్యులతో చర్చించి ఉపయోగించాలని సూచించారు.

## హైకోర్టు బెంచ్ ఏర్పాటు శుభపరిణామం



సీఎం, డిప్యూటీ సీఎం చిత్రపటాలకు పాలాభిశేకం చేస్తున్న న్యాయవాదులు

**కళ్యాణదుర్గం టౌన్, నవంబర్ 26 ప్రభాతవార్త:**
కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఐదు నెలల్లోనే కర్నూల్ లో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు అసెంబ్లీలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఇతర మంత్రులు, ఎమ్మెల్యేలు ఏకగ్రీవంగా తీర్మాణం చేయడంతో బెంచ్ ఏర్పాటు చేయడం మన రాయలసీమ వాసులకు మంచి శుభాపరిణామమని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు. ప్రజావేదిక వద్ద న్యాయవాధుల సంఘం నాయకులు, న్యాయవాదులతో కలిసి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ప్రధాన మంత్రి నరేంద్ర మోడి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిశేకం చేపట్టారు.

## ఘనంగా 75వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**కళ్యాణదుర్గం రూరల్, నవంబర్ 26 ప్రభాతవార్త**



మాట్లాడుతున్న కరెస్పాండెంట్ సంగప్ప

పట్టణంలోని శ్రీ వివేకానంద పాఠశాలలో 75వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా కరెస్పాండెంట్ సునీత సంగప్ప మరియు పాఠశాల అకాడమీ కో ఆర్డినేటర్ నరసింహచారి మరియు హైస్కూల్ ప్రధాన ఉ పా ద్యా య ౦ ు ల ౦ వన్నూరుస్వామి ఆధ్వర్యంలో పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు యొక్క ఉపన్యాసాలు, డ్యాన్సులు నిర్వహించగా అందులో ప్రత్యేకంగా నిర్వహించిన మాక్ పార్లమెంటులో విద్యార్థులు ఎంపీలుగా, మినిస్టర్స్ గా అద్భుతంగా నిర్వహించి అవగాహన కల్పించారు. అయితే విద్యార్థులు ఎంపీలు అవుతారో లేదో పార్లమెంటుకి వెళ్తారు లేదో గానీ ఢిల్లీనే మన పాఠశాలకు తీసుకువచ్చిన విధంగా సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు సి.గంగాధర విద్యార్థులకు ప్రత్యేకంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

**బ్రహ్మసముద్రం నవంబర్ 26 ప్రభాతవార్త**



బ్రహ్మసముద్రం మండల కేంద్ర నందుదళిత సంఘం నాయకుల ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు ముందుగా బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం నకు పూలమాలవేసి నివాళులర్పించారు ఈ కార్య క్రమంలో దేవపుత్ర ఏసుఫ్ యం అర్ పి ఎస్ మారేన్న సి బి టి.యం.ఆంజనేయులు మరియు దళిత సంఘం నాయకులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహం నకు పూలమాలవేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

## భక్త కనకదాసు విగ్రహ ఏర్పాటుకు విరాళాలు



భక్త కనకదాసు విగ్రహ ప్రతిష్టాపనకు విరాళం అందజేస్తున్న దృశ్యం

**కళ్యాణదుర్గం రూరల్, నవంబర్ 26 ప్రభాతవార్త:**
పట్టణంలోని హిందూపురం బైపాస్ కనకదాస సర్కిల్ నందు ఏర్పాటు చేస్తున్న శ్రీ భక్త కనకదాసుల వారి విగ్రహ ప్రతిష్ట ఏర్పాటు నిమిత్తం కళ్యాణదుర్గం నియోజకవర్గ కురుబ సంఘం అధ్యక్షులు కామక్కపల్లి నాగరాజుకి బోరంపల్లి గ్రామస్థులు బండి మల్లికార్జున రూ.5వేలు, బోరంపల్లి రామాంజినేయులు రూ.5వేలు విరాళంగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కురుబ పాతూరి ఆంజినేయులు, వెంకటేశులు, పోలయ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఈ నెల 30వ తేదీనే ఎన్‌టిఆర్ భరోసా ఫించన్ల పంపిణీ

**డి.హీరేహాళ్, నవంబర్ 26 ప్రభాతవార్త:**
నవంబర్-2024 నెలకు సంబంధించిన ఎన్‌టిఆర్ బరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం డిసెంబర్ 1వ తేదీన ఆదివారం ప్రభుత్వ సెలవు కావడంతో ఈ నెల 30వ తేదీన ఉదయం 6గంటల నుండి పెన్షన్ల పంపిణీ చేస్తున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి దాస్ నాయక్ మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కావున ఫించను దారులు ఎవరూ కూడా ఫించన్ల కొరకు సచివాలయం వద్దకు కానీ, ఇతర కార్యాలయాల వద్దకు గాని వెల్లవలసిన అవసరం లేదని ఆయన తెలిపారు. ఈ నెల 30వ తేదీన 100శాతం పెన్షన్లను పంపిణీ చేయబడుతుందని, ఏదైనా సాంకేతిక సమస్యలు ఉన్నవారికి డిసెంబర్ 2వ తేదీన పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. పెన్షన్ దారులు అందరూ ఈ నెల 30వ తూదఈప ఇంటివద్దనే ఉండి పెన్షన్ సొమ్మును పొందాల్సిందిగా ఆయన కోరారు.

## లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి




ఆర్డీఓ కార్యాలయం వద్ద సిఐటియూ ధర్నా

**కళ్యాణదుర్గం టౌన్, నవంబర్ 26 ప్రభాతవార్త:**
మంగళవారం కళ్యాణదుర్గం పట్టణంలో దేశ వ్యాప్తంగా జరుగుతున్న ఆందోళనలలో భాగంగా పట్టణంలో ఆర్టీసీ బస్టాండ్ నుండి ఆర్డీఓ కార్యాలయం వరకు సిఐటియూ ఆద్వర్యంలో ర్యాలీ నిర్వహించి కేంద్ర ప్రభుత్వానికి నినాదాలు చేశారు. అనంతరం ఆర్డీఓ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. సిఐటియూ జిల్లా సహాయ కార్యదర్శి అచ్యుత్ ప్రసాద్ అద్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సిఐటియు జిల్లా అధ్యక్షులు శకుంతల, ఏపి రైతు సంఘం జిల్లా నాయకులు బిహెచ్ రాయుడు, మాట్లాడుతూ బిజెపి ప్రభత్వ నరేంద్రమోడి అధికారం చేపట్టిన తరువాత పెట్టుబడిదారులకు అనుకూలంగా కార్మికులను బానిసలుగా పని చేయడానికి ఈ ప్రభుత్వం పూనుకుందని, అందుకే నేడు దేశ వ్యాప్తంగా కార్మికుల ఆందోళనలు చేయాల్సి వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు మల్లికార్జున, రంగనాథ్, రఘు, రాము, రామచంద్ర, శివ, వన్నూర్, మేరీ, గోవిందమ్మ, రాధ, లావణ్య, రామంజమ్మ, విజయనిర్మల, తిప్పీరమ్మ, పాతక్క, రాధ, రామచంద్ర, ఈశ్వర్, రైతు సంఘం నాయకులు మల్లికార్జున, అరవింద్, ఎన్ఎఫ్ఐ నాయకులు శివ, వంశీ, అంగన్వాడీ కార్యకర్తలు, మున్సిపల్ కార్మికులు, హామాలీ కార్మికులు, శ్రీరామిరెడ్డి సత్యసాయి కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## కే.టీ.ఎస్ కళాశాలలో భారత రాజ్యాంగ దినోత్సవం



సమావేశంలో మాట్లాడుతున్న అధ్యాపకులు

**రాయదుర్గం రూరల్, నవంబర్ 26 ప్రభాతవార్త:**
స్థానిక కే.టీ.ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం కళాశాల రాజనీతి శాస్త్ర విభాగం మరియు జాతీయ సేవా పథక విభాగం సంయుక్త ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్బంగా కళాశాల ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ డా. శ్రీనివాసులు అంబెద్కర్ గారి చిత్రపటానికి పూలమాలను వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో ఏ దేశానికి లేని అతి పెద్ద లిఖిత రాజ్యాంగం మన సొంతమన్నారు. ముఖ్య అతిధిగా విచ్చేసిన రాయదుర్గం మున్సిపాలిటి కమీషనర్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ నా దృష్టిలో మన రాజ్యాంగం ఒక అద్భుతం అని విద్యార్థులు రాజ్యాంగ విలువలను కాపాడుతూ బాధ్యత కలిగిన పౌరులుగా రాణించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్బంగా భారత రాజ్యాంగ విలువలను అవగాహన కలిగించే విధంగా నిర్వహించిన పోటీల్లో విజేతలైన విద్యార్థిని విద్యార్థులకు మహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో అతిధి కళాశాల పూర్వ విద్యార్థి, జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ ఈశ్వర, అధ్యాపకులు డా. కే అక్కినారాయణ, పరీషా ఫిర్దోష్, బాల నరసింహులు, పాలరాజు, మల్లికర్జున, వినోద్, లీలావతి, నాగమణి, తదితరులు మరియు, ఎన్సిసి సి.టి.ఓ జక్కల కిరణ్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డి.నారాయణ, జి.కోదండరాములు, దొడ్డ నాగప్ప, ఎన్సిసి క్యాండేట్లు ఎన్ఎస్ఎసన వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవం వేడుకలు



సిబ్బందితో ప్రతిజ్ఞ చేయిస్తున్న తహశీల్దార్

**గోరంట్ల, నవంబర్ 26 పభాతవార్త**
75వ భారత రాజ్యాంగ అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ మారుతిప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం యొక్క విశిష్టత గురించి తెలియచేస్తూ భారత రాజ్యాంగ హక్కులను, పౌరుల హక్కులు బాధ్యతలను వివరించారు. ప్రభుత్వ కార్యాలయాలు ప్రజల సేవ కోసమేనని కార్యాలయం సిబ్బంది అందరూ ప్రజలకు సహకరించి వారి సమస్యలను శాంతియుతంగా పరిష్కారం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, గ్రామ రెవెన్యూ అధికారులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## రాజ్యాంగ ఫలాల సృష్టికర్త డాక్టర్ బిఆర్ అంబేద్కర్

**గోరంట్ల, నవంబర్ 26 ప్రభాతవార్త**



అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న నాయకులు

గోరంట్ల పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మండల ఎంఇఎఫ్, ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. దేశ ప్రజలందరికి న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం అందిస్తున్న మన రాజ్యాంగం ఆమోదించబడిన రోజు అని భారత సమాజంలో సామాజిక రుగ్మతలైన అంటరానితనం, కుల, లింగ వివక్షత అజ్ఞానం నిరక్షరాస్యతలను రూపుమాపి భారత సమాజంలో అన్ని వర్గాలకు రాజ్యాంగ ఫలాలు అందించడానికి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కృషి ఎంతో కొనియాడతగిందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రిటైర్డ్ అంజినప్ప, ఎంఇఎఫ్ గోరంట్ల ప్రధాన కార్యదర్శి ఓబులేసు, అధ్యక్షులు శ్రీనివాసులు, కార్యవర్గసభ్యులు నాగేష్, టీచర్ రంగేనాయక్, ఎంఆర్‌పిఎస్ నాయకులు నారాయణ, నరసింహులు, గంగన్న, రామాంజినేయులు, పులేరు నాగరాజు, శబరీష్, తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమాలు విజయవంతం చేసిన అందరికి ఎంఇఎఫ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మధుసూదన్ ధన్యవాదాలు తెలియచేశారు.

## జాతీయస్థాయి పోటీలకు తురకలపట్నం విద్యార్థి

**రొద్దం నవంబర్ 26 ప్రభాతవార్త**
ఉమ్మడి అనంతపురం జిల్లాలోని ఈనెల 23 నుండి 25 తారీకు వరకు కొనకొండ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన రాష్ట్రస్థాయి సాఫ్ట్బాల్ అండర్ 19 విభాగం పోటీలలో మంచి ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపిక అయినా విద్యార్థి బి చరణ్ ను వ్యాయామ ఉపాధ్యాయుడు జి రామకృష్ణ అభినందించడం జరిగింది విద్యార్థి బి చరణ్ లో ప్రతిభ ఉందని గుర్తించి ఎప్పటికప్పుడు శిక్షణ ఇచ్చి జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చిన వ్యాయామ ఉపాధ్యాయుడు జి రామకృష్ణను పాఠశాల సిబ్బంది గ్రామ ప్రజలు అభినందించడం జరిగింది. మహారాష్ట్రలోని జలగావ్ లో జనవరిలో ఐదు రోజులపాటు జరగబోయే పోటీలలో పాల్గొంటారని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో శివరాం శ్రీనివాసులు సీతారాం ప్రసాద్ మధుసూదన్ రెడ్డి శ్రీనివాసులు వెంకటరమణ విద్యార్థులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

**గుత్తి, నవంబర్ 26 ప్రభాతవార్త**



మున్సిపల్ కమీషనర్ నివాళులు అర్పిస్తున్న దృశ్యం

పట్టణంలో మంగళవారం భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని డైమండ్ జూబ్లీ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్‌టిఆర్ సర్కిల్‌లో వున్న అంబేద్కర్ విగ్రహానికి మున్సిపల్ కమీషనర్ జబ్బార్‌మియా పూలమాల వేసి నివాళులు అర్పించారు. అదేవిధంగా టిడిపి కన్వీనర్ ఎంకె చౌదరి ఆధ్వర్యంలో టిడిపి నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అలాగే వైకాపా కన్వీనర్ హుస్సేన్‌పీరా, గోవర్ధన్‌రెడ్డి, ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలు నివాళులు అర్పించారు. ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు అంజన్‌ప్రసాద్, రామదాసు ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులు అర్పించారు. రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ ఓబులేసు ఆధ్వర్యంలో సిబ్బంది అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పెన్నఅర్ల కార్యాలయంలో అబూబకర్, కుళ్లాయిబాబు ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిపి విశాలాక్షి, ఎంపిడిఓ ప్రభాకర్‌నాయక్ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో వక్తలు మాట్లాడుతూ దేశ ప్రజానీకానికి సమన్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం అందించేందుకు భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆధ్వర్యంలో కమిటీ రాజ్యాంగం రూపొందించారన్నారు. అదేవిధంగా కోర్టు ప్రాంగణంలో అదనపు జడ్జి శ్రీహరి ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు.

## పురాతన బావులు శుభ్రం



నాగులబావిని శుభ్రం చేసిన దృశ్యం

**గుత్తి, నవంబర్ 26 ప్రభాతవార్త**
గుత్తి మున్సిపాలిటీ పరిధిలోని పురాతన బావులను శుభ్రం చేసేందుకు మున్సిపల్ కమీషనర్ జబ్బార్‌మియా ఆధ్వర్యంలో మున్సిపల్ సిబ్బంది నడుం బిగించారు. ఈ మేరకు మంగళవారం కోట ప్రాంతంలోని నాగులబావిని శుభ్రం చేసేందుకు చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో వున్న అన్ని బావులను శుభ్రపరిచి భూగర్భజలాలు పెంపొందించేందుకు తగు చర్యలు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా కన్వీనర్ హుసేన్‌పీరా, టిడిపి కన్వీనర్ ఎంకె చౌదరి, జనసేన నేత రామకృష్ణ, మున్సిపల్ ఏఇ రవికుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులు పంటల బీమా చేయించుకోవాలి




వ్యవసాయాధికారి మాట్లాడుతున్న దృశ్యం

**గుత్తి, నవంబర్ 26 ప్రభాతవార్త**
మండల వ్యాప్తంగా రైతులు పంటల బీమా చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారి ముస్తాక్‌అహ్మద్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని తొండపాడు గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రబీ సీజన్‌లో ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం, వాతావరణ పంటల బీమా పథకం గురించి రైతులకు అవగాహన కల్పించారు. వేరుశనగ, జొన్న, కంది, తదితర పంటలకు ఈ పథకం వర్తిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సురేంద్ర, స్వాతి, తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగం చారిత్రాత్మకం



విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయిస్తున్న దృశ్యం

**తాడిమర్రి, నవంబర్ 26 ప్రభాతవార్త**
భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన నవంబర్ 26ని పురస్కరించుకుని మంగళవారం తాడిమర్రి ఉన్నత పాఠశాలలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి శీనానాయక్ విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. భారత ప్రభుత్వం పంపిన సందేశాన్ని విద్యార్థులకు వివరించి భారత రాజ్యాంగం ఆవస్యకతను, ప్రత్యేకతను తెలిపారు. ప్రపంచ దేశాల్లో భారతదేశానికి ఉన్న రాజ్యాంగం, ప్రత్యేకత మరి ఏదేశానికి లేదని తెలిపారు. అలాగే మండల పరిషత్ కార్యాలయంలోనూ, ఉపాధి పనుల ప్రదేశాల్లో అధికారులు భారత రాజ్యాంగం గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రంగారావు, ఇఓఆర్డి విజయశేఖర్‌నాయుడు, ఏపిఓ సంజీవరెడ్డి, నిడిగల్లు సర్పంచు భూషణ్, పంచాయితీ కార్యదర్శులు రిజ్వానా బేగం, హేమలత, సీనియర్ అసిస్టెంట్ సుదర్శన్‌రెడ్డి, ఉపాధిహామీ సిబ్బంది, జూనియర్ అసిస్టెంట్ ప్రతాప్, ఏపిఓ సంజీవరెడ్డి, అశోక్‌కుమార్‌రెడ్డి, ఉపాధిహామీ కూలీలు, లైబ్రేరీ సిబ్బంది, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అనంతకుమారికి సామాజిక సేవారత్న అవార్డు



అనంతకుమారిని సన్మానిస్తున్న దృశ్యం

**నవంబర్ 26, ప్రభాతవార్త**
బ్రాహ్మణ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షురాలు వి.అనంతకుమారికి సామాజిక సేవారత్న అవార్డుతో సత్కరించారు. మంగళవారం విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో జాతీయ న్యాయ దినోత్సవమును పురస్కరించుకొని లీగల్ సర్వీస్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రామదాసప్పు నాయుడు ఆధ్వర్యంలో సన్మానం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ హోంమినిస్టర్ వసంత నాగేశ్వరరావు, ఆల్‌ఇండియా లాయర్స్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజేంద్రప్రసాద్, టిడిపి అధికార ప్రతినిధి రమేష్‌తో పాటు సామాజిక ప్రముఖులు, న్యాయవాదులు పాల్గొని తప్పుడు కేసులు ఎదుర్కోవడం ఎలా..? అనే పుస్తకావిష్కరణ చేశారు.

## రాజ్యాంగాన్ని భగవద్గీత, ఖురాన్, బైబిల్‌గా భావించాలి



అంబేద్కర్ విగ్రహంవద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం

**ఉరవకొండ, నవంబర్ 26 ప్రభాతవార్త**
భారత రాజ్యాంగాన్ని ప్రజలందరూ భగవద్గీత, ఖురాన్, బైబిల్‌గా భావించి గౌరవిస్తూ అందుకు అనుగుణంగా నడుచుకోవాలని సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎం.గౌస్‌పీరా, తాలుకా కార్యదర్శి జె.మల్లికార్జున అన్నారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని క్లాక్‌టవర్ కూడలిలోగల రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ వజ్రకరూరు మండల కార్యదరి ్శ డి.సుల్తాన్, ఈశ్వర్ అల్లా తోపుడుబండ్ల సంఘం అధ్యక్షులు చక్రధర్, ప్రధాన కార్యదర్శి గంగాధర్, ఎర్రిస్వామి, కూరగాయల సంఘం అధ్యక్షులు అయ్యప్పరెడ్డి, సభ్యులు నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

**ఎంఆర్‌పీఎస్ ఆధ్వర్యంలో....** ఎంఆర్‌పీఎస్ నాయకులు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ డివిజినల్ సభ్యులు కౌకుంట్ల రవి, ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.రాజు, తాలుకా అధ్యక్షులు రాంపురం చెన్నప్ప, ప్రధాన కార్యదర్శి కౌకుంట్ల సురేష్, పార్లమెంటు డివిజన్ అధ్యక్షులు ఎం.రామాంజినేయులు, నియోజకవర్గ అధ్యక్షులు ఎం.మారెన్న తదితరులు పాల్గొన్నారు.

**చాబాల సర్పంచ్ ఆధ్వర్యంలో...** పట్టణంలోని క్లాక్ టవర్ కూడలిలోగల రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి చాబాల గ్రామ సర్పంచ్ మల్లెల జగదీష్ దళిత నాయకులతో కలిసి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు మీనుగ రఘుపతి, పీతా నరసింహులు, బైనే భార్గవ్, మైనార్టీ నాయకులు లాలుసాహెబ్, వాల్మీకి సంఘం నాయకులు జగన్, సూరి తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో ఉపాధ్యాయుడు మృతి

**ఉరవకొండ, నవంబర్ 26 ప్రభాతవార్త**



బెస్త వెంకటస్వామి (ఫైల్‌ఫోటో)

మండల పరిధిలోని రాకెట్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోషియల్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న బెస్త వెంకటస్వామి (52) గుండెపోటుతో మృతి చెందారు. జిల్లా కేంద్రంలో నివాసముంటున్న ఆయన ఉదయం 6 గంటల సమయంలో ఇంట్లో గుండెపోటుతో కుప్పకూలిపోగా కుటుంబ సభ్యులు స్థానికంగా ఆసుపత్రికి తరలించగా పరీక్షించిన వైద్యులు ఆయన మృతి చెందినట్లు నిర్ధారించారు. 2001లో ఉపాధ్యాయుడిగా విధుల్లో చేరిన ఆయన 2017 నుండి రాకెట్ల జెడ్పీ ఉన్నత పాఠశాలలో సోషియల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నారు. ఆయనకు భార్య వరలక్ష్మి, ఇద్దరు కొడుకులు (10వ, 8వ తరగతి చదువుతున్నారు) ఉన్నారు. బెస్త వెంకటస్వామి మరణవార్త తెలియగానే పాఠశాలకు సెలవు ప్రకటించారు. గ్రామ మాజీ సర్పంచ్ ఎం.అశోక్‌కుమార్, పాఠశాల ఉపాధ్యాయులు జిల్లా కేంద్రానికి వెళ్లి ఆయన భౌతికకాయాన్ని దర్శించుకొని పూలమాలవేసి నివాళులర్పించారు. మృధు స్వభావి, మంచి మనిషి ఇలా గుండెపోటుతో మరణించడానికి జీర్ణించుకోలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.

## జై భీమ్ సంఘం ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవం

**ఉరవకొండ, నవబంర్ 26 ప్రభాతవార్త**



అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

జై భీమ్ యువజన సంఘం ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలో రాజ్యాంగ దినోత్సవం ఘనంగా జరిగింది. స్థానిక మాల వీధిలోని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి సంఘం నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్బంగా నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ నేతృత్వంలో రచించబడిన రాజ్యాంగం ప్రపంచ దేశాలన్నింటిలోనూ ఉత్తమమైనదన్నారు. రాజ్యాంగం స్వేచ్ఛ, సమానత్వాన్ని కల్పించి అందరినీ సమాన హక్కులను కల్పించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ యువజన సంఘం గౌరవ అధ్యక్షులు తమ్మన్న, అధ్యక్షులు లేపాక్షి, ఉపాధ్యక్షులు సోమశేఖర్, కోశాధికారి గంగోల రాజు, కార్యదర్శి రాజేష్, కార్యనిర్వహక కమిటీ సభ్యులు మోహన్, అజిత్, మల్లికార్జున పాల్గొన్నారు.

## సిమెంటు రోడ్డు నిర్మాణానికి భూమిపూజ



సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న దృశ్యం

**ఉరవకొండ, నవంబర్ 26 ప్రభాతవార్త**
పట్టణంలోని రంగావీధి వెంకటేశ్వరస్వామి ఆలయంవద్ద సిమెంటు రోడ్డు నిర్మాణానికి తెలుగుదేశం పార్టీ నాయకులు మంగళవారం భూమిపూజ చేశారు. రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ చొరవతో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం నిధులు 2.5 లక్షల రూపాయల వ్యయంతో ఈ రోడ్డు నిర్మాణం జరుగుతుందని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ పి.రాజేష్, టీడీపీ సీనియర్ నాయకులు వేల్పుల శ్రీనివాసులు, వార్డు సభ్యుడు వేల్పుల వాసుదేవుడు, బూత్ కన్వీనర్లు బెస్త రమేష్, బోయ జగన్నాథ్, బీరే శేఖర్, నిమ్మల ప్రసాద్, దేవి హరి, బండారు హరి, మృత్యుంజయ, మురళీకృష్ణ, ప్రకాష్, తుకారాం, రమేష్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని మృతదేహం లభ్యం



పొలాల్లో పడిఉన్న గుర్తు తెలియని మృతదేహం

**రాయదుర్గం రూరల్, నవంబర్ 26 ప్రభాతవార్త**
మండల పరిధిలోని చదం రైల్వేగేటు వద్ద ఓ పోలాల్లో గుర్తు తెలియని మృతదేహం లభ్యమైంది. మంగళవారం ఉదయం పొలాల్లోకి వెళ్తున్న గ్రామ రైతులు మృతదేహాన్ని గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. మృతుని వివరాలు తెలియాల్సి ఉంది. హత్య చేసి పడేశారా?, ఆత్మహత్యా యత్నానికి అతడే పాల్పడ్డాడా అన్నది పోలీస్ విచారణలో తెలియాల్సి ఉంది. మృతుని వయస్సు సుమారు 55 సంవత్సరాలు ఉండవచ్చని స్థానికులు పేర్కొన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యత

పుట్టపర్తి, నవంబరు 26( ప్రభాతవార్త )


అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న జిల్లా కలెక్టర్ చేతన్

భారత రాజ్యాంగ పరిరక్షణ మనందరి బాధ్యత అని, అందుకు ప్రతి భారతీయుడూ తన వంతుగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ టి.యస్. చేతన్ తెలిపారు. మంగళవారం ఉదయం కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాలులో 75వ భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ భారతరత్న డా. బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ప్రజలందరికీ భారత రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ భారత రాజ్యాంగ పీఠికను చదివి వినిపించారు. న్యాయ చట్టాల పరిరక్షణకు తమ వంతు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, డిఆర్ఓ విజయసారథి , వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారతదేశ రాజ్యాంగం ద్వారా ప్రజలు అనేక హక్కులను పొందుతున్నారన్నారు. రాజ్యాంగమే మనకు స్ఫూర్తి అని తెలిపారు. సమాజంలోని ప్రతి ఒక్కరు అభివృద్ధికి, శాంతికి కృషి చేయాల్సిన అవసరం ఉందని కలెక్టర్ తెలిపారు.

## నియోజకవర్గానికి 15వేల ఇళ్లు


సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు గుండుమల

అగళి, నవంబర్ 26 ప్రభాతవార్త

గత ఐదేళ్లలో అగళి మండలంలో ఒక రెండు వందల ఇళ్లను కూడా కొత్తగా నిర్మించకపోగా, 2019 సంవత్సరంలో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో మంజూరు చేసిన ఇళ్ల లబ్దిదారులు అర్థాంతరంగా నిలిపివేశారు. తెలుగుదేశం ప్రభుత్వం మారడంతో నూతన ప్రభ్తువం వైఎస్ఆర్‌సిపి నాయకులు అర్థాం తరంగా ఆగిన ఇ్ల నిర్మాణాలను పూర్తి చేయించలేక, వారికి బిల్లులు చెల్లించ లేకపోవడంతో అవి మొండి గోడలకే పరిమితం అయ్యాయి. మడకశిర నియోజక వర్గానికి నూతనంగా ఎమ్మెల్యే అయిన ఎంఎస్.రాజు మడకశిర తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ గుండుమల తిప్పేస్వామి, కృష్ణార్జునుల్లా పోరాడి పేదలందరికీ పక్కా ఇల్లు ఉండాలన్న ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వద్దకు వెళ్లి 15వేల ఇళ్లను మంజూరు చేయించారని, అందుకు ముఖ్యమంత్రికి ఎమ్మెల్యే, ఇన్‌చార్జ్, జడ్పిటిసి ఉమేష్ కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా 75వ రాజ్యాంగ దినోత్సవం


రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న దృశ్యం

బెలుగుప్ప, నవంబర్ 26 ప్రభాతవార్త

బెలుగుప్ప మండల కేంద్రంలో మండల విద్యాకార్యాలయంలో ఎంఈఓ మల్లారెడ్డి, హరికృష్ణ అంబేద్కర్ చిత్రటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి 75వ రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎస్సీ కాలనీలో అంబేద్కర్ భవనంలో అంబేద్కర్ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి అంబేద్కర్ గురించి విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చిరంజీవి, కృష్ణవేణి, నరసింహులు, శంకర్, ఎరిస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవం


ప్రతిజ్ఞ చేయిస్తున్న దృశ్యం

కంబదూరు, నవంబర్ 26 ప్రభాతవార్త

భారత రాజ్యాంగం ప్రతి ఒక్కరికీ స్వేచ్ఛ, సమానత్వాన్ని అందించిందని కంబదూరు మండల తహశీల్దార్ బాలకిషన్ అన్నారు. మంగళవారం తహశీల్దార్ కార్యాలయంలో 75వ రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి తహశీల్దార్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన మాట్లాడుతూ.. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం గురించి సిబ్బందికి అవగాహన కల్పించారు. అనంతరం వారు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## స్కానర్ ప్రింట్ పరికరాలు వితరణ


స్కానర్ ప్రింట్ పరికరాలు ఆర్డిటి రీజనల్ డైరెక్టర్ సుబ్బారావు

బెలుగుప్ప, నవంబర్ 26 ప్రభాతవార్త

బెలుగుప్ప మండల కేంద్రంలో కెజిబివి పాఠశాలకు ఆర్డిటి రీజనల్ డైరెక్టర్ సుబ్బారావు స్కానర్, ప్రింటర్‌లను వితరణగా అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇతరులకు సాయం చేసే గుణం ప్రతి ఒక్కరికీ ఉండాలని రాబోయే రోజుల్లో మీరు ఉన్నతస్థాయికి ఎదగాలని కొన్ని సూచనలు,సలహాలు, ఆ పాఠశాలకు చెందిన విద్యార్థులకు తెలియజేశారు. మండల విద్యాధికారి మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ 10వ తరగతిలో 550 మార్కులు సాధించాలని, సాధించడం వల్ల ఆర్డిటి వారు కార్పోరేట్ స్కూళ్లలో స్థానం కల్పిస్తారని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ నాగరత్న భాయి ఏటిఎల్ సురేంద్ర, సీఓ చెన్నరాయుడు తదితరులు పాల్గొన్నారు.

## విందుకు హాజరైన తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు

మడకశిర టౌన్ నవంబర్ 26 ప్రభాతవార్త

శ్రీ సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొర్లకుంట అంజనప్ప మంగళవారం పట్టణంలోని యాదవ కళ్యాణ మండపంలో జరిగిన నియోజకవర్గస్థాయి కూటమి సమావేశానికి హాజరయ్యారు ఇందులో భాగంగా మున్సిపల్ కాంట్రాక్టర్ అక్కంపల్లి బాబన్న స్వగృహానికి జిల్లా అధ్యక్షులు అంజనప్ప మధ్యాహ్నం హాజరై బాబన్న కుటుంబ సభ్యులతో కలిసి విందులో పాల్గొన్నారు. అనంతరం మున్సిపల్ కాంట్రాక్టర్ బాబన్న కుటుంబ సభ్యులతో కలిసి జిల్లా అధ్యక్షుడికి శాలువా పూలమలలు వేసి ఘనంగా సన్మానించారు.

## గ్రామీణ మహిళల ఆర్థిక పురోభివృద్ధికి పి ఆర్ డి ఎస్ తోడ్పాటు


పంపిణీ చేసిన కుట్టుమిషన్లతో మహిళ

పుట్టపర్తి రూరల్ నవంబర్ 26 ప్రభాతవార్త

గ్రామీణ మహిళలకు చేయూతనందించి వారిని ఆర్థిక పురోభివృద్ధి వైపు నడిపించడమే ప్రభాత్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ లక్ష్యమని ఆ సంస్థ సెక్రటరీ ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తి మండలం పరిధిలోని పెడపల్లి గ్రామంలో మంగళవారం పలువురు మహిళలకు కుట్టు మిషన్లు అందజేశారు. ప్రభాత్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ సెక్రటరీ ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో, అవహాటా, స్టిట్టటంగ్ జర్మనీ వారి సహకారంతో, బుక్కపట్నం, కొత్తచెరువు పుట్టపర్తి గ్రామాలలోని మహిళలు పి ఆర్ డి ఎస్ నందు టైలరింగ్ శిక్షణ పొందిన మహిళలకు మంగళవారం మూడో విడతలో 47 మంది మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ డి ఎస్ సెక్రటరీ ప్రభాకర్ రెడ్డ, పద్మావతి, భారతి, టైలరింగ్ కోచ్ వినుత, కంటి నిపుణులు డాక్టర్ బషీర్ అహమ్మద్ గ్రామ పెద్దలు హాజరైయ్యారు.కుట్టు మిషన్లు పొందిన లబ్దిదారులు శిక్షణతో పాటు తక్కువ కాలంలో అనుభవజ్ఞులైన శిక్షకులతో శిక్షణ ఇప్పిస్తూ గుణాత్మకమైన దర్జీ వృత్తిని నేర్పి. మంచి మిషన్లు పంపినీ చేసి నందుకు చాలా సంతోషంగా ఉందని, ఈ సహకారం వలన మేము మా కుటుంబాలకు ఆసరాగా నిలుస్తామని వారు తెలిపారు.

## విద్యుత్ సబ్ స్టేషన్ను సందర్శించిన విద్యార్థులు



విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద విద్యార్థులు

పుట్టపర్తి రూరల్ నవంబర్ 26 ప్రభాతవార్త

పుట్టపర్తి మండల పరిధిలోని జగరాజు పల్లి సమీపంలో ఏర్పాటు చేసిన విద్యుత్ సబ్స్టేషన్ ఆదర్శ పాఠశాల విద్యార్థులు మంగళవారం సందర్శించారు. ఇండస్ట్రియల్ విజిట్లో భాగంగా పాఠశాల విద్యార్థులు గ్రామ సమీపంలో గల విద్యుత్ 33/11 కే వి సబ్ స్టేషన్ ను సందర్శించి అక్కడ సిబ్బంది సబ్ స్టేషన్ లో గల ట్రాన్స్ఫర్మర్ ఫంక్షనింగ్ ఫీడర్ బ్రేకర్స్ పనిచేసే విధానంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం ఆదర్శ పాఠశాలలో భారత రాజ్యాంగం దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు అందులో భాగంగా విద్యార్థిని విద్యార్థులకు పాఠశాలలు ఎస్సే రైటింగ్, ప్రసంగాలు వివిధ రకాల పోటీలను నిర్వహించి ప్రతిభ కనపరచిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రమేష్ బాబు, ఒకేషనల్ ట్రైనర్ శ్రీనివాసులు, అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ స్ఫూర్తిని చాటుతున్న కూటమి

పుట్టపర్తి కలెక్టరేట్, నవంబర్ 26 ప్రభాతవార్త

75 వసంతాల రాజ్యాంగ దినోత్సవ వేడుకల సందర్భంగా మంగళవారం మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తన నివాసంలో మీడియాతో మాట్లాడారు. ఖిప్రజాస్వామ్యం అనేది ప్రజల హక్కులు, స్వేచ్ఛ, సమానత్వం, వంటి మౌలిక విలువలపై ఆధారపడి ఉంటుందన్నారు. ఈ విలువలను పరిరక్షించడం, ప్రజాస్వామ్య వ్యవస్థను విజయవంతంగా నిర్వహించడం రాజ్యాంగ ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. అంతకు ముందు పీవీ కేకే ఇంజనీరింగ్ కళాశాలలో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, రాజ్యాంగం అనేది దేశ ప్రజల హక్కులు, స్వేచ్ఛ, సమానత్వం వంటి మౌలిక విలువలను పరిరక్షించే పటిష్ఠమైన కవచం లాంటిదన్నారు. ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశంలో రాజ్యాంగం పాత్ర చాలా అసాధారణమైనదనీ కొనియాడారు. భారతదేశ సమగ్రతను, స్వేచ్ఛను, సమానత్వాన్ని కాపాడుతూ ప్రజాస్వామ్యాన్ని రక్షించడానికి ఎంతో సాహసోపేతమైన రాజ్యాంగ రచనలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కృషి మరువలేనిదన్నారు. రాజ్యాంగం ప్రజాస్వామ్యానికి నైతికమైన, చట్టపరమైన, వ్యవస్థాగత బలాన్ని అందిస్తూ ప్రజాస్వామ్యాన్ని దృఢంగా నిలబెట్టింది. భారత రాజ్యాంగ రచనను 1949 నవంబర్ 26న భారత రాజ్యాంగాన్ని ఆమోదించారన్నారు. రాజ్యాంగం ప్రజలకు మౌలిక హక్కులు, ఆర్థిక సమానత్వం, సామాజిక న్యాయం కల్పిస్తుందన్నారు. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చుతూ, ఆశయాలను సాధించే ఒక మార్గదర్శిగా చిరకాలం నిలుస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం, రాజ్యాంగ విలువలకు అనుగుణంగా ఏపీలో చంద్రబాబుపాలన కొనసాగుతోందన్నారు

## ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం


అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

కుందుర్పి, నవంబర్ 26 ప్రభాతవార్త

75వ భారత రాజ్యాంగ దినోత్సవాన్ని కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ఆదేశాల మేరకు టిడిపి ప్రజా ప్రతినిధులు నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచులు పెద్ద నరసింహప్ప, రాఘవేంద్రబాబు, మాజీ ఎంపిటిసి మల్లికార్జున, జడ్పిహెచ్ఎస్ చైర్మన్ రాంబాబు, మాజీ కోఆప్షన్ మెంబర్ తాయిర్, జిల్లా యూత్ కార్యదర్శి రామమూర్తి నాయుడు, డీలర్లు నాగేంద్ర, మర్రిస్వామి, రవి, అనిమేటర్స్ నాగరాజు, చలిమేష్ సీనియర్ నాయకులు శ్రీరాములు, బసప్ప, బేల్దారి వెంకటేషులు, నారాయణప్ప, సత్యనారాయణ, గుప్తా, మహిళ నాయకురాలు విజయమ్మ, బూత్ కన్వీనర్లు మర్రిస్వామి, పూల వెంకటేష్, వీరేష్ యాదవ్, జానంపల్లి నాగేంద్ర, గోసి హనుమంతరాయుడు, మల్లా వెంకటేష్, అంగడి నాగరాజు, తెప్పమయ్య గారి హనుమంతరాయుడు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ కార్యకర్తలను పరామర్శించిన మాజీ మంత్రి డాక్టర్ పల్లె

పుట్టపర్తి, నవంబర్ 26, ప్రభాతవార్త

అనారోగ్యానికి గురైన అనంతపురం జిల్లా కేంద్రంలోని సవేరా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న పుట్టపర్తి నియోజకవర్గానికి చెందిన పలువురు టిడిపి కార్యకర్తలను మంగళవారం మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పరామర్శిం చారు. బుక్కపట్నం మండలం సిద్దరాంపురం గ్రామానికి చెందిన వెంకట రాముడు ఇటీవలే విద్యుత్ ఘాతానికి గురై తీవ్ర ప్రమాదం చోటుచేసుకోవడం మెరుగైన వైద్య చికిత్సల కోసం అనంతపురం జిల్లా కేంద్రంలోని సవేరా ఆసుపత్రిలో వైద్య సేవలు పొందుతున్నారు. విషయం తెలుసుకున్న పల్లె వెంకట్రాముడును పరామర్శించి ధైర్యం చెప్పారు. అన్ని విధాలుగా అండగా ఉంటామని అధైర్య పడవద్దని ఆ కుటుంబానికి భరోసా ఇచ్చారు. తీవ్ర గాయాలతో బాధపడుతున్న వెంకట రాముడుకు మాజీ మంత్రి పల్లె కొంత ఆర్థిక సాయం అందజేశారు. అలాగే నల్లమాడ మండలం దొన్నికోటకు చెందిన పెద్దప్ప నాయుడు అదే ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సమాచారాన్ని తెలుసుకొని అతన్ని పరామర్శించారు.వారికి అన్ని విధాలుగా అండగా ఉండి మెరుగైన వైద్యం అందించాలని ఆస్పత్రి యాజమాన్యానికి మాజీ మంత్రి సూచించారు.

## రాజ్యాంగ నిర్మాత ఆశయాలను కొనసాగిద్దాం : ఎమ్మెల్యే అమిలినేని


అంబేద్కర్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే, నాయకులు

కళ్యాణదుర్గం టౌన్, నవంబర్ 26 ప్రభాతవార్త:

రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం ఎమ్మెల్యే కార్యాలయంలో ప్రజా వేదిక వద్ద రాజ్యాంగ రచయిత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి రాజ్యాంగ దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజ్యాంగం అమలు అయి నేటికి 75ఏళ్ళు పూర్తియిందని, నాటి నుంచి నేటి వరకు మన భారతదేశం అనేక రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. అదే స్ఫూర్తిఓ మరింత అభివృద్ధి సాధించేందుకు బావి తరాలకు అంబేద్కర్ యొక్క ఆశయాలను తెలిపి ముందుకు తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డ్రైనేజి కాలువల నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ కాలనీవాసుల ఆందోళన


ఆందోళన చేస్తున్న కాలనీవాసులు

విడపనకల్లు, నవంబర్ 26 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ఉప్పరకాలనీ, కురుబకాలనీవాసులు డ్రైనేజి కాలువల నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ మంగళవారం పెద్దఎత్తున ఆందోళన చేపట్టారు. సర్పంచును ఉద్దేశించి డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేస్తూ తమ అసమ్మతిని వ్యక్తం చేశారు. పూర్వం నుండి మురుగునీరు వేరే మార్గంలో ప్రవహిస్తున్నప్పటికి ఇప్పుడు కొత్తగా మా కాలనీ గుండా తీసుకరావడం ఎందుకు అని ప్రశ్నిస్తున్నారు. ఈ నిర్ణయం వల్ల కాలనీవాసలు అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని కాలనీవాసులు వాదిస్తున్నారు. సర్పంచు, అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ పూర్వం నుండి మురుగునీరు వేరే మార్గంలో వెళుతున్నప్పుడు ఇప్పుడు మా కాలనీ గుండా ఎందుకు తీసుకరావాలని ఈ నిర్ణయం తీసుకునే ముందు స్థానికుల అభిప్రాయాలను ఎందుకు తీసుకోలేదని వారు ప్రశ్నిస్తున్నారు. మురుగునీరు వల్ల దుర్గంధం, దోమల సమస్య వ్యాధులు వ్యాప్తి చెందే ప్రమాదం వంటి సమస్యలు తలెత్తే అవకాశం వుందని వారు తెలియచేశారు. ఈ విషయంపై సర్పంచు. సంబంధిత అధికారులను కాలనీవాసులు నిలదీశారు. ఎస్ఐ ఖాజాహుస్సేన్, సిబ్బంది అక్కడికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. . ఈవిషయమై గ్రామ పంచాయతీ కార్యదర్శితో మాట్లాడగా డ్రైనేజి వ్యవస్థ ఏర్పాటుకు ఎమ్మెల్యే నుండి నిధులు మంజూరయ్యాయని ఈ పనిని సరిగా చేయాలని స్థానికుల అభిప్రాయాలను కూడా పరిగణలోకి తీసుకుంటామని ఆయన తెలిపారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ


చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

కళ్యాణదుర్గం, నవంబర్ 26 ప్రభాతవార్త

పేదల ఆరోగ్య పరిరక్షణ ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదేళ్లుగా ఒక్కరికి కూడా ముఖ్యమంత్రి సహాయనిధి అందిన దాకలాలు లేవని, ప్రభుత్వంలో ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నా ప్రజలకు మంచి చేయాలని ఆరోగ్య శ్రీ వర్తించని వారి కోసం ముఖ్యమంత్రి గారు స్పందించి వారికి ఆర్థిక సాయం అందించారని అందులో భాగంగా నేడు ప్రజావేదిక వద్ద 15 మంది అనారోగ్య బాధితులకు రూ.7.10 లక్షల చెక్కులు అందించామని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు. సవేరా ఆసుపత్రిలో ఆరోగ్య శ్రీ వర్తించడం లేదనే విషయం చెప్పకుండా అనారోగ్య బాధితుల నుంచి పూర్తి మొత్తం వసూలు చేసి బిల్లులలో సంతకాలు చేసి ఇవ్వమని అడిగితే మాకు అథారిటీ లేదని నిర్లక్ష్యంగా సమాధానలు చెబుతున్నారని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి ఆసుపత్రులపై చర్యలు తీసుకోవాలని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్తామన్నారు.

## ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం


అంబేద్కర్-చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

పుట్టపర్తి (కల్చరల్), నవంబర్ 26, ప్రభాతవార్త

భారత రాజ్యాంగ దినోత్సవంను స్థానిక అంబేద్కర్ భవనము నందు ఆంధ్రప్రదేశ్ ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ బేకరీ గంగాధర్, మరియు ఎమ్మార్పీఎస్ నాయకుల ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, భారతదేశానికి బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రూపకల్పన చేసి అందజేసిన సందర్భంగా పతి యేడాది నవంబర్ 26న భారత రాజ్యాంగ దినోత్సవంగా నిర్వహిస్తుండడం పట్ల హర్షం వెలిబుచ్చారు. రాజ్యాంగాన్ని భారతదేశ ప్రభుత్వానికి అందజేసినటువంటి ఈ రోజున ఘనంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం ఆనందంగా ఉందన్నారు.

## రత్నాకర్‌ను సత్కరించిన బేకరీ గంగాధర్

పుట్టపర్తి (కల్చర్), నవంబర్ 26, ప్రభాతవార్త

శ్రీసత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జె.రత్నాకర్‌ను ఆంధ్రప్రదేశ్ ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ బేకరీ గంగాధర్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆర్‌జె.రత్నాకర్‌కు గజమాలతో సత్కరించి దుశ్శాలువతో ఘనంగా సన్మానించారు.

రత్నాకర్‌ను సత్కరిస్తున్న బేకరీ గంగాధర్ దృశ్యం →



## పంటల బీమా ప్రీమియం రాష్ట్ర ప్రభుత్వమే భరించాలి

డి.హీరేహాళ్, నవంబర్ 26 ప్రభాతవార్త

రబీ పంటల బీమా ప్రీమియం రాష్ట్ర ప్రభుత్వమే భరించాలని, బీమా ప్రీమియం పేరుతో రైతులపై బారం వేయవద్దని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మండల కమిటి సభ్యులు ఎం. మల్లికార్జున డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం ఆయన మండల కేంద్రంలో విలేఖర్లతో మాట్లాడుతూ రబీ పంటల బీమా ప్రీమియం రైతులే చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం వలన చిన్న కారు రైతులు, పేద రైతులు, కౌలు రైతులు ఇబ్బందులు పుతున్నారన్నారు. గత ప్రభుత్వ కాలంలో ఉచిత పంటల బీమా పథకం అమలు చేసి రాష్ట్ర ప్రభుత్వమే ప్రీమియం చెల్లించిందని గుర్తు చేశారు. అదే తరహాలో బీమా ప్రీమియం ప్రస్తుత రబీ పంట కాలంలో కూడా చెల్లించాలని రైతులు కష్టపడి పంటలను కనీస ధరలు రాక నష్టపోతున్న ఈ తరుణంలో రైతులను అన్ని విధాలా ప్రభుత్వం ఆదుకోవాల్సి ఉందన్నారు. ప్రవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు పంటల బీమా పథకం అప్పగించడం వలన బీమా ప్రీమియం పేరుతో కంపెనీలు లాభాలు గడిస్తున్నాయన్నారు. రైతులకు మాత్రం బీమా పరిహారాలు అందడం లేదన్నారు. అందుకు సమగ్ర పంటల బీమా పథకం తీసుకువచ్చి ప్రభుత్వమే ఇన్సూరెన్స్ కంపెనీ నడిపి బీమా పరిహారాలు అందించేలా చర్యలు చేపట్టాలని కోరారు. అన్ని పంలకు పంటల బీమా పథకం అమలు జరిగేలా సమగ్ర పంటల బీమా పథకం తీసుకురావాలని, పెట్టుబడి పెట్టి నష్టపోతఉన్న కౌలు రైతులకే పంటల బీమా పరిహారాలు అందించాలనీ, పప్పుశెనగకి 450విలేజ్ గ్రామం యూనిట్‌గా తీసుకోవడం జరిగిందన్నారు. వరికి 315, మొక్కజొన్నకు 525, వేరుశెనగకు 480గా పంటలకు మండల యూనిట్‌గా తీసుకోవడం జరిగిందని, టమోటాకు 1600రూఎపాయలు వెదర్ బేస్‌కి జిల్లా యూనిట్‌గా తీసుకోవడం జరిగిందన్నారు. ఏఐసి ఆఫ్ ఇండియా వెదర్ బేసిగా ఫీచర్ జనరల్ ఇన్సూరెన్స్ ఇల్డ్ బేసిగ్గా తీసుకోవడం జరిగిందన్నారు. అనంతపురం జిల్లాను పంటలకు ప్రకటించడం జరిగిందని, కావున ఇవి వరి పంటకు ఈ నెల 30వ తేదీ చివరి తేదీగా మిగతి పంటలకు డిసెంబర్ 15వ తేదీ వరకు ప్రకటించడం వల్ల రైతులకు ఈ విధమైన ఇన్సూరెన్స్ పూర్తి నష్టదాయమకమని ఆయన డిమాండ్ చేశారు.

## గొర్రెల షెడ్లు ప్రారంబించిన అధికారులు


గొర్రెల షెడ్లు ప్రారంబించి ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, నాయకులు

డి.హీరేహాళ్, నవంబర్ 26 ప్రభాతవార్త

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ సహకారంతో నిర్మించిన గొర్రెల షెడ్లను డిడబ్ల్యుఎంఎ పీడి సలీంబాష, ఎంపిడిఓ దాస్‌నాయక్, ఏపీఓ ఓబన్న, రామకృష్ణ, ఈసీ రవి తదితరులు మగళవారం ప్రారంబించారు. డి.హీరేహాళ్ మండల పరిధిలోని కుడ్లూరు గ్రామం వద్ద గొర్రెల షెడ్లను వారు లాంచనంగా ప్రారంభించి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన గొర్రెల షెడ్లను ప్రారంభించామని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండల కన్వీనర్ హనుమంతరెడ్డి, ఎంపిటిసి గంగాధర, సర్పంచ్ గంగన్న, శ్రీకాంత్‌రెడ్డి, ఉపాధి సిబ్బంది దేవరాజ్, శ్రీనివాసులు, నరసన్న, గురుమూర్తి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## జక్కలవడికి, బెనికల్లులో పోలం పిలుస్తోంది



పొలం పిలుస్తోందిలో పాల్గొన్న అధికారులు.

కణేకల్లు, నవంబర్ 26 ప్రభాతవార్త:

కణేకల్లు మండలంలోని జక్కలవడికి మరియు బెనకల్లు గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు, రాయితీల గురించి అలాగే సాంకేతిక సలహాలు, యాజమాన్య పద్దతుల గురించి గ్రామ రైతులకు తెలియజేశారు. అలాగే వ్యవసాయ వాఖ తరుపున ప్రస్తుతం రబీ సీజన్‌కు సంబంధించి 40శాతం సబ్సీడితో వేరుశెనగ విత్తనాలు కొరకు రైతులు రైతు భరోసా కేంద్రం నందు సిబ్బందిచేత నమోదు చేయించుకోవాలన్నారు. క్వింటాలు ధర రూ.9,600కాగా అందులో 40శాతం అనగా రూ.3,840 రాయితీ పోను రైతులు రూ.5,760 మాత్రమే చెల్లించాల్సి ఉంటుందన్నారు. వర్షాధార ప్రాంత అభివృద్ధి పథకం కింద పంటలకు గరిష్టంగా రెండు లక్షల వరకు రాయితీ కోసం రైతు భరోసా కేంద్రంలో దరఖాస్తు ఫారం సమర్పించాల్సి ఉంటుందని, వరి కొనుగోలు కేంద్రానికి సంబంధించి ఉన్న తాధికారులకు నివేదిక పంపామని, అనుమతులు రాగానే సంబంధిత రైతు భరోసా కేంద్రాలకు సమాచారం పంపుతామని తెలిపారు. కణేకల్లు మండలానికి సంబంధించి 150క్వింటాళ్ల వేరుశెనగ విత్తనాలను కేటాయించామన్నారు. రానున్న రోజుల్లో తుఫాను కారణంగా పంట కోతలను ఒక వారం రోజులు వాయిదా వేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు భరోసా కేంద్రం సిబ్బంది మహాలక్ష్మి, రైతులు, గ్రామ పెద్దలు మరియు ప్రజలు పాల్గొన్నారు.

## సేవలకు గుర్తింపుగా అవార్డుతో సన్మానం

డి.హీరేహాళ్, నవంబర్ 26 ప్రభాతవార్త


ఉపాధ్యాయున్ని సన్మానిస్తున్న దృశ్యం

డి.హీరేహాళ్ మండలంలోని పులకుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భౌతికశాస్త్రం ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న శ్రీనివాసులుని మంగళవారం విజయవాడలో రాష్ట్రవినియోగ దారుల సమాఖ్య సమావేశంలో వినియోగదారులకు చేసిన సేవలకు గుర్తింపుగా శ్రీనివాసులుకి రాష్ట్ర ఉత్తమ వినియోగదారుల సేవక్ అవార్డుతో ఆ సంస్థ రాష్ట్ర ఛైర్మెన్ యం.నాగేశ్వరరావు సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీనివాసులు గత రెండు దశాబ్దాల పైగా వినియోగదారుల ఉద్యమంలో వివిధ జిల్లా, రాష్ట్రస్థాయి హోదాలలో పనిచేయడం జరుగుతున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఫుడ్‌కంట్రోలర్ ప్రభాకర్‌రావు, కృష్ణా, జిల్లా విపత్తుల మరియు అగ్ని మాపక అధికారి ఎం.విజయ్, సురేష్కుమార్, బొబ్బిలి బంగరయ్య, మొదలగు అధికారులతో పాటు రాష్ట్ర వ్యాప్త వినియోగదారుల నాయకులు పాల్గొన్నారు.

## నాటుసారాపై ఉక్కు పాదం

కంబదూరు, నవంబర్ 26 ప్రభాతవార్త

కర్ణాటక మద్యం, నాటు, సారా తయారీపై ఉక్కు పాదం మోపుతూ కఠిన చర్యలు తీసుకుంటామని కంబదూరు ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ఇన్‌చార్జ్ సీఐ సునీల్‌కుమార్ అన్నారు. మంగళవారం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని కుందుర్పి, మండలం బసాపురంలో మహిళ వద్ద నుంచి 76 కర్ణాటక మద్యం, శెట్టూరు మండలం అనుంపల్లి వద్ద ఒక వ్యక్తి కర్ణాటక మద్యం తరలిస్తుండగా 110 మద్యం పాకెట్లను స్వాధీనం చేసుకుని అరెస్ట్ చేయడంతోపాటు కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సిఐ సునీల్‌కుమార్ మీడియాకు వెల్లడించారు. అంతే కాకుండా క ంబదూరు క ఆ్వరీ సమీపంలో నాటుసారా స్థావరాలపై దాడి చేసి 400 లీటర్ల బెల్లపు ధ్వంసం చేసినట్లు తెలియజేశారు. ఎక్సైజ్ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాసులు, ఎన్ఫోర్స్‌మెంట్ విభాగం ఎక్సైజ్ ఇన్స్‌పెక్టర్ అన్నపూర్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

